క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



కోనసాపపేటలో రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న నాయకులు

కొత్తపల్లి: మండలంలో పలు బాధిత కుటుంబాలకు శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కోనసాపపేటకు చెందిన ఉప్పాడ బంగారి విద్యుత్ షాక్‌తో, చొడిపల్లి రాజు ప్రమాదవశాత్తూ ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాలను కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పొన్నాడ ఉప సర్పంచ్ కారే ఉదయ్ కిరణ్, ఉమ్మిడి చిన్న, ఉమ్మిడి అప్పారావు, చోడిపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

శృంగార వల్లభుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం: మండలంలోని శృంగార వల్లభుని ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం మూడో శనివారం కావడంతో ఈ వారం వేల సంఖ్యలో స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ఈఓ పులి నారాయణ మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందుల తలెత్తకుండా చర్యలు చేపట్టారు. టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామికి 2,58,570 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ నారాయణమూర్తి తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు, దాతలకు ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమచార్యులు, నారాయణాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. సుమారు ఆరు వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు ఈఓ తెలిపారు. ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సర్పవరం వెళ్లి పింఛను అందజేత



సర్పవరం వెళ్లి లోవతల్లికి పింఛను అందజేసిన వలంటీరు శ్యామ్

సామర్లకోట: సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా శనివారం పింఛనుదారు సర్పవరంలో బంధువుల ఇంటి వద్ద ఉండడంతో వలంటీర్ అక్కడకు వెళ్లి ఫించను అందజేశారు. 13వ వార్డుకు చెందిన పింఛనుదారు చొప్ప లోవతల్లి బంధువుల ఇంటి వద్ద ఉండడంతో 7వ సచివాలయానికి చెందిన వలంటీరు శ్యామ్ సర్పవరం వెళ్లి పింఛన్ అందజేశారు.

ఓటర్ల సర్వే పరిశీలన

కొత్తపల్లి: మండలంలో వాకతిప్పలో జరుగుతున్న ఓటర్ల సర్వేను శనివారం నియజకవర్గ ఓటు నమోదు అధికారి సుబ్బారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో 100 శాతం సర్వే పూర్తయిందన్నారు. పూర్తయిన సర్వే రికార్డులను తనిఖీ చేస్తున్నామన్నారు. మృతి చెందిన, వలస వెళ్లిన, నకిలీ ఓటర్ల గుర్తింపు, నోటీసుల జారీ ఏ విధంగా చేశారనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు చెప్పారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

సామర్లకోట: స్థానిక బీసీ బాలికల వసతిగృహంలోని విద్యార్థులకు జనసేన నాయకులు శనివారం సాయంత్రం పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తుమ్మల బాబు, పార్టీ నాయకులు సరోజ్ వాసు, మంచెం సాయి, బిక్కిన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రమౌళికి దొరబాబు పరామర్శ



నారాయణమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన దవులూరి దొరబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు

సామర్లకోట: పారిశ్రామికవేత్త గుణ్ణం చంద్రమౌళిని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు శనివారం పరామర్శించారు. ఇటీవల చంద్రమౌళి అమ్మమ్మ మదుకూరి సూర్యనారాయణమ్మ మృతి చెందారు. దాంతో చంద్రమౌళి స్వగృహంలో సూర్యనారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. చంద్రమౌళిని ఓదార్చి, సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.



పిఠాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు



పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు



ఉప్పాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గొల్లప్రోలు మండలం చేబ్రోలులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజల మదిలో రాజన్న పదిలం

- వాడవాడలా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి
- మహానేతకు ఘన నివాళులు
- గ్రామాల్లో జోరుగా సేవాకార్యక్రమాలు

పిఠాపురం: సంక్షేమ పథకాల సారథి, పేదల పెన్నిధి దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లోని వాడవాడలా నిర్వహించారు. గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిఠాపురంలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు బొజ్జా రామయ్య, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొప్పన శివనాథ్, మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగలి బాబ్జీ, మొగలి అయ్యారావు, గండేపల్లి బాబీ, కారే శ్రీనివాసరావు, కొత్తపల్లి మండల వైస్ ఎంపీపీ శెట్టిబత్తిన నాని, ఆనాల సుదర్శన్, పచ్చిమళ్ల అప్పలరాజు, కొత్తపల్లి బుజ్జి, బోను దేవ, రెడ్డెం జనార్దనరావు, బాలిపల్లి రాంబాబు, బొజ్జా దొరబాబు, ముమ్మిడి శ్రీనివాసరావు, గంద్రేటి శ్రీరామచంద్రమూర్తి, అరిగెల రామయ్యదొర తదితరులు స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసేవలో తనదైన శైలిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి వాటిని సమర్థవంతంగా అమలు చేసిన మహానేత రాజశేఖరరెడ్డి అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో సజీవంగానే ఉన్నారన్నారు. అనంతరం పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పారిశుధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు.

గొల్లప్రోలులో...

గొల్లప్రోలు నగర పంచాయతీలో పార్టీ పట్టణాధ్యక్షుడు పర్ల రాజా ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చేబ్రోలులో జెడ్పీటీసీ వులవకాయల నాగ లోవరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. సర్పంచ్ దొండపాటి లోవతల్లి, పుప్పాల బాబులు, ఓరుగంటి చక్రి, తుమ్మలపల్లి ఈశ్వరరావు, పడాల ప్రభాకర్, ఇసరపు రామకృష్ణ, వులవకాయల బాబ్జి తదితరులు పాల్గొన్నారు. పిఠాపురం మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నర్శింగపురంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వాకతిప్పలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తపల్లి: మండలవ్యాప్తంగా శనివారం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. వాకతిప్పలో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ రాష్ట్ర కార్యాదర్శి రావు చిన్నారావు, పార్టీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప్పాడ బీచ్‌రోడ్డు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, నాగులాపల్లిలో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి అబ్బిరెడ్డి రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలోనూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్, వైస్ ఎంపీపీ చెట్టుబత్తిన సురేష్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గింజాల శ్రీనివాసరావు, సర్పంచులు నక్కా మణికంఠ, పాలాని దొరబాబు, రాంగళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు
- మహానేతకు ఘనంగా నివాళులు



మున్సిపల్ సెంటర్‌లో మహానేతకు నివాళులర్పిస్తున్న దొరబాబు, చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు

సామర్లకోట: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, పట్టణ పార్టీ కార్యదర్శి సేపెని సురేష్, చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ ఉబా జాన్‌మోజెస్‌ల ఆధ్వర్యంలో శనివారం ప్రసన్నాంజనేయస్వామి, రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత పేదల కోసం రూ.రెండు కిలోబియ్యం, ఆరోగ్యశ్రీ, 108, రైతులకు ఉచిత విద్యుత్తు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన బాటలోనే తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి మరో రెండు అడుగులు ముందుకు వేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులు, గర్భిణులు, బాలింతలకు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. బడేలమ్మ చెరువు వద్ద ఉన్న సిరి మానసిక దివ్యాంగుల కేంద్రంలో పండ్లు, రొట్టెలు పంపిణి చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, పెద్దాపురం జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మండల పరిధిలో....

మండల పరిధిలోని వేట్లపాలెంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు మహానేతకు నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు గోలి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. మాధవపట్నంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం ఆధ్వర్యంలో, ఉండూరులో సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, మాధవపట్నంలో జిల్లా యూత్ కార్యదర్శి మేడిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో, పవరలో సర్పంచ్ వీరంరెడ్డి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

పెద్దాపురంలో..

పెద్దాపురం: స్థానిక మున్సిపల్ సెంటర్, క్యాంప్ కార్యాలయం, సిరివాడ, ఉలిమేశ్వరం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు, గుడివాడ, చదలాడ, పులిమేరు గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకు దొరబాబు మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందారు వీరబాబు. పరిమి శ్రీనులతో కలసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయా వార్డులు, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల్లోని మహానేత విగ్రహాలకు దవులూరి నివాళలుర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కాపగంటి కామేశ్వరరావు, కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కర్, ఆరెళ్ళి వీర్రాఘవులు, విడదాసరి రాజా, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, సర్పంచ్‌లు కనపర్తి చీమదొర, ఒబిలిశెట్టి పెద్దకాపు, కందుల వెంకటాచలం, గుర్రాల యాకోబు, బంగారు కృష్ణ, సుందరెడ్డి రాజు, ఎద్దు కుమార్, లక్కాకుల నానాజీ, శైల గణేష్, నరాలశెట్టి త్రినాథ్, వల్లూరి కుట్టయ్య చౌదరి, చల్లా చిన వీర్రాజు, గోలి రామారావు, పల్లా శ్రీనివాస్ యాదవ్, కుంచే అమరావతి, శేషకుమారి, పెదిరెడ్ల రామకృష్ణ, మద్దూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కాండ్రకోటలో..

మండలంలోని కాండ్రకోటలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు గ్రామ నాయకులతో కలసి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జోకా నానాజీ, ఎంపీటీసీ భద్రరావు, ఆలయ చైర్మన్ గవరసాని వీరాస్వామి, పల్ల గంగారావు, గంటా రామస్వామి, ఒబిలిశెట్టి వెంకటేశ్వరరావు సిద్దాంతి, లక్కాకుల కృష్ణ, గవరసాని రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సామర్లకోటలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దవులూరి దొరబాబు తదితరులు



సామర్లకోట బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన దొరబాబు, చైర్‌పర్సన్



కాండ్రకోటలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

విద్యార్థులకు అన్నింటా అవగాహన ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది రాంబాబు

పెద్దాపురం: విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థికీ ప్రతి అంశంపైనా పూర్తి అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు అన్నారు. లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సరస్వతి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని జవహర్ లాల్ మున్సిపల్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది రాగం కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో న్యాయవాదులు అత్తిలి ప్రభూజీ, మడికి రాంబాబు తదితరులు బాలికా చట్టాలపై విద్యార్థులు అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన న్యాయ సేవలపై న్యాయవాదులు కందుల వెంకటాచలం, ఎం.రాంబాబు, ఎస్.విశాలక్ష్మి, కేవీ చలం, ఎస్.దుర్గారావు, పలు సూచనలు, సలహాలిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల మణి, పారా లీగల్ వలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, కె.నానిబాబు, చందు, సూర్యనారాయణమూర్తి, భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీసాల వెంకన్నకు ప్రత్యేక పూజలు



మీసాల వెంకన్న

కరప: మండలం యండమూరులో వేంచేసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రావణమాసం సందర్భంగా వంశపారంపర్య అర్చకులు పెద్దింటి సీతారామం ప్రత్యేక పూజలు చేశారు. మీసాల వెంకటేశ్వరస్వామిగా పిలిచే స్వామివారిని దర్శించి, ఏడువారాలు, ఏడు ప్రదక్షిణలు చేసి మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని అర్చకుడు సీతారామం తెలిపారు. శనివారం స్వామి దర్శనానికి కాలి నడకన వచ్చిన పరిసర గ్రామాల భక్తులకు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు చింతా ఈశ్వరరావు, పెదకొత్తూరు మాజీ సర్పంచ్ చింతా దుర్గాశ్రీ దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. సర్పంచ్ మార్నెళ్ల శివ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, మీసాల చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యదేవుని ప్రాకారసేవ



సత్యదేవుడు, అమ్మవారిని తిరుచ్చి వాహనం మీద ఊరేగిస్తున్న భక్తులు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ప్రాకారసేవ శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చి వాహనం మీద ప్రతిష్ఠించి తూర్పు రాజగోపురం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి వేదమంత్రాలు, బాజాభజంత్రీల నడుమ ఆలయ ప్రాకారంలో మూడు సార్లు ఊరేగించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా ప్రధానాలయానికి చేర్చారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం



విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న సీఎంఓ నాగేశ్వరరావు

కొత్తపల్లి: విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని జిల్లా సర్వశిక్ష అభియాన్ సీఎంఓ చామంతి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కొమరగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పరిసరాల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఐటీ కో ఆర్డినేటర్ శాస్త్రి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊడిన స్కూల్ బస్సు చక్రం



మసీదు సెంటర్ సమీపంలో ఊడిపోయిన బస్సు చక్రం

సామర్లకోట: స్థానిక మసీదు సెంటర్‌లో శ్రీ చైతన్య విద్యా సంస్థల బస్సు చక్రం ఊడిపోయింది. విద్యార్థులను ఇళ్ల వద్ద దింపే క్రమంలో పిఠాపురం రోడ్డులో వస్తున్న బస్సు చక్రం శనివారం సాయంత్రం ఒకసారిగా ఊడిపోవడంతో బస్సు డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది.

జనవిజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న జిల్లా గౌరవాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

పిఠాపురం: శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం ప్రశ్నించడం, పరిశీలించడం, ప్రయోగం చేయడం, నిర్ధారించడం, ప్రజల ప్రగతి కోసమే సైన్స్ ఉందని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు వి.సత్యనారాయణరెడ్డి అన్నారు. గొల్లప్రోలు నంబర్-1 ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన జన విజ్ఞాన వేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక గొల్లప్రోలు మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. సంఘ గౌరవాధ్యక్షులుగా కడారి తమ్మయ్యనాయుడు, దాడి పద్మనాభం, అధ్యక్షుడిగా ఏలేటి నానిబాబు, ప్రధాన కార్యదర్శిగా దాసం గోవిందరాజులు, ఉపాధ్యక్షులుగా ఎంవీ సత్యనారాయణ, అనిశెట్టి సీతారామరాజు, సీమంతుల సురేష్‌కుమార్, ట్రెజరర్‌గా జీఎస్ఎన్ మూర్తి, సమతా కన్వీనర్‌గా చల్లా ఉమా మంగతాయారు, కల్చరల్ కమిటీ కన్వీనర్‌గా సీహెచ్‌వీఎల్ ఆచార్యులు, యూత్ కన్వీనర్‌గా టి.వీరమణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

జేఎన్‌టీయూకే అభివృద్ధి ప్రశంసనీయం



సెంచూరియన్ వర్సిటీ వీసీ రాజును సత్కరిస్తున్న వీసీ ప్రసాదరాజు

బాలాజీచెరువు: విజయనగరం సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు శనివారం జేఎన్‌టీయూకేను సందర్శించారు. జేఎన్‌టీయూకే వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజుతో సమావేశమై వర్సిటీ అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ ఆంధ్రాయునివర్సిటీ వీసీగా ఉన్న సమయంలో ప్రొఫెసర్ రాజు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ఈయన హయాంలో యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ఆ వర్సిటీ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. అనంతరం ప్రొఫెసర్ రాజును సత్కరించారు. రెక్టార్ కేవీ రమణ, రిజిస్ట్రార్ సుమలత, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

జీ-20 సదస్సుపై విద్యార్థులకు అవగాహన

తుని రూరల్: జీవన విధానం పర్యావరణహితం కావాలని ఏపీఎన్‌జీసీ క్లస్టర్ కో ఆర్డినేటర్ చందక కిరణ్‌కుమారి అన్నారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ, ఏపీ ఎన్‌జీసీ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని తాళ్లూరు ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో యువ మంతన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 6 నుంచి 10 వరకు ఢిల్లీలో జరగనున్న జీ-20 సదస్సుపై విద్యార్థులకు అవగాహన, చైతన్య పర్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు క్లస్టర్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమారి చెప్పారు. 20 దేశాలకు చెందిన జెండాలతో 20 మంది విద్యార్థులను ఆయా దేశాధినేతలుగా పెట్టి ఆయా దేశాలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలు, పరిష్కారాలపై మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ అందరి తక్షణ కర్తవ్యంగా పేర్కొన్నారు. ఎంఈఓ పి.గీతాదేవి, ఎంఈఓ-2 రామకృష్ణ, హెచ్‌ఎం జోషిపాల్, జిల్లా కోఆర్డినేటర్ కేవీకే మహేశ్వరరావు, డివిజనల్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.